క్లుప్తంగా

బడిఈడు పిల్లల గుర్తింపు



బాలికోన్నత పాఠశాల సమీపంలో వివరాలు సేకరిస్తున్న ఎంఈఓ ఎ.రవీంద్ర

ఆకివీడు: బడి మానివేసిన విద్యార్థులందరినీ పాఠశాలలకు పంపించే విధంగా ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్టు ఎంఈఓ ఎ.రవీంద్ర చెప్పారు. స్థానిక బాలికోన్నత పాఠశాల సమీపంలో గురువారం బడికి వెళ్లని విద్యార్థి వివరాలు సేకరించారు. మూడు రోజుల పాటు మండలంలో పర్యవేక్షించి, బడికి వెళ్లని పిల్లల్ని గుర్తించి, ఆయా పాఠశాలల్లో చేర్పిస్తామని తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు ఆర్ ఇందిర మాట్లాడుతూ 9వ, 6వ తరగతి విద్యార్థులు ఇద్దరిని గుర్తించి జెడ్పీ, ఓ ప్రైవేటు స్కూల్‌లో చేర్పించినట్టు చెప్పారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి



కుముదవల్లిలో మాట్లాడుతున్న భానునాయక్

పాలకోడేరు: అంటువ్యాధులు, జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అడిషనల్ డీఎంహెచ్ఓ భానునాయక్ అన్నారు. కుముదువల్లి గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ క్యాంపస్ గురువారం ఆయన పరిశీలించారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ లెప్రసీ వ్యాధి రోగులను గుర్తించేలా సర్వే పూర్తి స్థాయిలో చేయాలన్నారు. టీబీ రోగులను గుర్తించడమే కాకుండా వారికి ప్రభుత్వం అందిస్తోన్న మందులను సక్రమంగా వాడించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ స్వర్ణ నిరంజని, సూపర్‌వైజర్లు ఆయ్యప్ప శ్రీనివాస్, నాగమణి, మహాలక్ష్మి, ఏఎన్ఎం హేమలత, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం



సూచనలిస్తున్న డీఎంహెచ్ఓ మహేశ్వరరావు

పాలకోడేరు: పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని డీఎంహెచ్ఓ మహేశ్వరరావు అన్నారు. గురువారం పాలకోడేరు పీహెచ్‌సీతో ఎలిమెంటరీ పాఠశాలను, అంగన్‌వాడీలను ఆయన పరిశీలించారు. వసతులు, పరిసరాల పరిశుభ్రతపై ఆరా తీశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆహారం, తాగునీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పీహెచ్‌సీ డాక్టర్ సీహెచ్ రంగం నాయుడు, సీహెచ్ సత్యనారాయణ, పీహెచ్ఎన్ కుమారి, సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది ఉన్నారు.

పథకాలతో మెరుగుపడిన ఆర్థిక స్థితిగతులు

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు



ఆకివీడు సచివాలయం-3లో ధ్రువ పత్రం అందిస్తున్న పీవీఎల్



జువ్వలపాలెంలో ధ్రువపత్రం అందజేస్తున్న పీవీఎల్, అధికారులు



వీరవాసరంలో ధ్రువపత్రం అందిస్తున్న దృశ్యం

ఆకివీడు: సంక్షేమ పథకాలతో ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. స్థానిక నగర పంచాయతీ సచివాలయం-3లో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్ని మాట్లాడారు. పథకాల అమలులో పారదర్శకంగా సేవలందిస్తోన్న వలంటీర్ల వ్యవస్థపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులంతా రూపాయి ఖర్చు లేకుండా అవసరమైన ధ్రువ పత్రాలను తీసుకొనే అవకాశం రావడం శుభ పరిణామమన్నారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి మాట్లాడుతూ మహిళా పక్షపాతిగా ఉన్న జగన్‌కు మహిళలంతా పూర్తి మద్దతు తెలపాలని కోరారు. మహిళా వలంటీర్లను పవన్ కల్యాణ్ విమర్శించిన తీరు దారుణమన్నారు. అనంతరం అర్హులకు ధ్రువ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ జి.కృష్ణమోహన్, వైస్ చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, చీఫ్‌విప్ పడాల శ్రీనివాసరెడ్డి, త్రిసభ్య కమిటీ చైర్మన్ కె.శిరెడ్డి మురళి, ఏఎంసీ మాజీ చైర్మన్ మోటుపల్లి గంగాధరరావు, వార్డు కౌన్సిలర్లు మోటుపల్లి కుమారి, నిమ్మల నాగు, తిమ్మారెడ్డి మాధవి, ఎండీ జిక్కి, గుండిగొలను సావిత్రి, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పళ్లెం అరుణకుమారి, శిరపు శ్రీనివాస్, ఆలీ, అంబటి రమేష్, హుస్సేన్, ఎండీ సిద్దిక్, మన్నే పోతరాజు, మోరా జ్యోతి, తిప్పా దుర్గా భవానీ, గునుకుల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాల లబ్ధి

కాళ్ల: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడమే జగనన్న సురక్ష కార్యక్రమ లక్ష్యమని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు పేర్కొన్నారు. గురువారం కాళ్ల మండలం జువ్వలపాలెం, సిసాలి గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులకు అవసరమైన ధ్రువ పత్రాలను అందజేశారు. పారదర్శకంగా ప్రజలకు మంచి సేవలు అందించడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని పీవీఎల్ చెప్పారు. ఆయన అడుగుజాడల్లోనే నియోజకవర్గంలో పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. జువ్వలపాలెం, సీసలి గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. నిస్వార్థంగా సేవలందిస్తోన్న వలంటీర్లపై దుష్ప్రచారం చేసేనాయకులకు ప్రజలే బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, ఎంపీపీ పెనుమత్స విశ్వనాథ రాజు, పార్టీ మండల కన్వీనర్ గణేశ్న రాంబాబు, సర్పంచ్‌ల బిళ్లకుర్తి ధనలక్ష్మి, మీసాల రమణ, రుద్దరాజు వెంకట్రామ కృష్ణంరాజు, కటారి లక్ష్మీపతి రాజు, గుర్రం బెన్ హర్, ముదుండి సురేష్ రాజు, కట్రెడి రామచంద్రరావు, మండల ప్రత్యేక అధికారి కె.కిషోర్ కుమార్, తహసీల్దార్ కృష్ణారావు, ఎంపీడీఓ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

సందడిగా జగనన్న సురక్ష

ఉండి: గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలు పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నారు. గురువారం ఉండి మండలం ఉణుదుర్రు ఎంపీడీఓ ఏవీ అప్పారావు ఆధ్వర్యంలో, ఎన్నార్పీ అగ్రహారంలో ఇన్‌చార్జి తహసీల్దార్ ఎస్‌వీఎస్ నాయుడు ఆధ్వర్యంలో సభలు నిర్వహించారు. ఉణుదుర్రులో 984, ఎన్నార్పీ అగ్రహారంలో 1,171 ధ్రువ పత్రాలు అందజేసినట్టు ఎంపీడీఓ తెలిపారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీ అల్లూరి మాధవి, జి.సుందర్‌కుమార్, కూనపరాజు వర్మ,రెడ్డి కనకదుర్గ, ఉపసర్పంచ్ మంచిగంటి హరి తదితరులు పాల్గొన్నారు.

గౌరగనమూడిలో..

పాలకోడేరు: మండలంలోని గౌరగనమూడి గ్రామంలోని సచివాలయం వద్ద సర్పంచ్ గొట్టుముక్కల శివాజీ రాజు అధ్యక్షతన గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అర్హులకు సర్పంచ్ శివాజీ రాజు, తహసీల్దార్ షేక్ హుస్సేన్, వ్యవసాయాధికారి నారాయణరావు, ఆర్ఎస్ఐ నాగభూషణరావులు ధ్రువ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యాయన్నారు.

ప్రతి కుటుంబానికీ మేలు

భీమవరం అర్బన్: ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు వివిధ కారణాలు చేత అందనివారు ఉంటే వారికీ మేలు చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమమని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలం లోసరి, ఎల్‌వీఎన్ పురం గ్రామాల్లో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో అర్హులకు ధ్రువ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, జేసీఎస్ మండల కన్వీనర్ కోమటి రాంబాబులు మాట్లాడారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అర్హులైన పేదలకు స్థలాలు మంజూరు చేసి ఇళ్లు నిర్మించుకునేటట్టు చేస్తున్నారని చెప్పారు. తాడేరు వంతెన, సచివాలయాలు, ఆర్‌బీకే, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు రోడ్ల, డ్రెయినేజీలు నిర్మించి అభివృద్ధి చేస్తున్నారన్నారు. గ్రామస్తులకు జల జీవన్ మిషన్ ద్వారా తాగునీరు అందించేందుకు పైపులైన్‌లు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే శ్రీనివాస్‌కు, సీఎం జగన్‌కు అండగా ఉండాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ వై.రవికుమార్, ఎంపీడీఓ కె.వెంకటలక్ష్మి, సర్పంచ్‌లు రామాని శివాజీ వర్మ, కేతా నాగబాబు, తిరుమాని శ్రీనివాస్, ఎంపీటీసీలు బొమ్మిడి కొండరాజు, వీరవల్లి శ్రీనివాస్, గుద్దటి రాబాబు, పెచ్చెటి పవన్‌కుమార్, తిరుమాని ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరంలో..

వీరవాసరం: ప్రజా సమస్యలపై స్పందించే పార్టీ వైఎస్సార్‌సీపీ అని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గ నాగ మల్లేశ్వరరావు అన్నారు. రాయకుదురు సచివాలయం-1, వీరవాసరం సచివాలయంలో గురువారం జరిగిన జగనన్న సురక్ష సభల్లో కుల, ఆదాయ ధ్రువ పత్రాలను అర్హులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలను తీసుకొచ్చిన గొప్ప నాయకుడు సీఎం జగన్ అని కొనియాడారు. సభల్లో పార్టీ మండల కన్వీనర్ గూడూరు ఓంకారం, సర్పంచ్‌లు చికిలే మంగతాయారు, గెద్దం భారతి, గొలగాని సత్యనారాయణ, పోలిశెట్టి సత్యనారాయణ, మానుకొండ ప్రదీప్‌కుమార్, గెద్దం భాస్కరరావు, నూకల కనకారావు, బోను జోష్న దేవి, కడలి ధర్మారావు, పోలిశెట్టి శివన్నారాయణ, మేడిది సుందరాజు, కె.జ్యోతి, సీహెచ్‌కే అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

జనాభా 4,266, పంచిన పత్రాలు 3,066

వీరవాసరం: వీరవాసరం సచివాలయం-1 పరిధిలో గురువారం జరిగిన జగనన్న సురక్ష సభలో రికార్డు స్థాయిలో ధ్రువ పత్రాలను పంపిణీ చేశారు. మొత్తం జనాభా 4,266 మందికి 3,066 సర్టిఫికెట్లను అందజేశారు. వీరవాసరం గ్రామ సర్పంచ్ చికిలే మంగతాయారు, పంచాయతీ కార్యదర్శి జేడీవీ ప్రసాద్ ఈ సచివాలయ పరిధిలో పనిచేస్తున్న వలంటీర్ల కృషి సఫలీకృతంగానే 3,066 సర్టిఫికెట్లను అందించినట్టు చెప్పారు.

జగనన్న సురక్షతో ప్రజలకు మేలు



32వ వార్డులో సర్టిఫికెట్లు అందజేస్తున్న వేంద్ర వెంకటస్వామి, తాతరాజు



భీమవరం 18 వార్డులో సర్టిఫికెట్లు అందజేస్తున్న కోడే యుగంధర్

భీమవరం(ప్రకాశం చౌక్): జగన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఏంతో మేలు చేకూరుతోందని వక్తలు పేర్కొన్నారు. భీమవరం పట్టణంలోని 6, 18, 32 వార్డు సచివాలయాల్లో గురువారం జగనన్న సురక్ష సభలు నిర్వహించారు. 6వ వార్డు సభలో ఏపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మేడిదా జాన్సన్, డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకట స్వామి, పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. 18వ వార్డు సభలో వైఎస్సార్‌సీపీ నేత, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడే యుగంధర్ అర్హులకు సర్టిఫికెట్లు అందజేశారు. 32వ వార్డు సభలో డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి, జేసీఎస్ కన్వీనర్ గాదిరాజు తాతరాజు పాల్గొన్ని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఆయా సభల్లో వక్తలు మాట్లాడుతూ సంక్షేమ పాలన నూటికి నూరుశాతం ప్రజలకు అందాలని లక్ష్యంతో సీఎం జగన్ పనిచేస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్నారని వివరించారు. ఆయా సభల్లో వార్డు ఇన్‌చార్జులు గాదిరాజు రామరాజు, ములపర్తిస్వామి జేసీఎస్ కన్వీనర్ చెల్లబోయిన సూర్యప్రకాష్, పాలవెల్లి మంగ, అల్లూరి నాగవల్లి, పేరిచర్ల రాజు,కందికట్ల ఎడ్వార్డ్, గంటా సుందర్‌కుమార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, పంచారామక్షేత్రం చైర్మన్ కోడే విజయలక్ష్మి, నల్లం రఘుబాబు, కూర్మదాసు శ్రీనివాసరావు, లీలఈశ్వరి, ఎండీ బాషా, ఎండీ ఖాన్, బొక్కా రామకృష్ణ, కాశీవిశ్వేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ చెల్లబోయిన సూర్యప్రకాష్, పాలపర్తి జోనా, కానుబోయిన వెంకటరమణ, మెట్ట మురళి, పాలవెల్లి మంగ, తదితరులు పాల్గొన్నారు.

మాణిక్యాంబకు సారె సమర్పణ




భీమేశ్వరస్వామికి ఆషాఢ మాస సారె సమర్పిస్తున్న మహిళలు

ఆకివీడు: స్థానిక ఠాణా వీధిలోని మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి ఆలయంలో మాణిక్యాంబ అమ్మవారికి మహిళలు గురువారం ఆషాడ మాస సారెను సమర్పించుకున్నారు. ఉపేంద్ర భజన మండలి ఆధ్వర్యంలో ప్రదర్శనగా సారెను (ప్రత్యేకంగా తయారు చేసిన పిండి వంటలు, స్వీట్లు) ఆలయానికి తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించుకున్నారు. మహిళలు లలితా సహస్ర నామ పారాయణం, సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. భీమేశ్వరస్వామికి గోరింటాకులతో అభిషేకం చేశారు. మహిళలు కోలాట నృత్యం చేశారు. ఈ సందర్భంగా భజన మండలి అధ్యక్షురాలు కాకరపర్తి సుశీల మాట్లాడుతూ పట్టణంలోని అమ్మవార్లకు, మావుళ్లమ్మ, విజయవాడలోని కనక దుర్గమ్మలకు ఈ ఏడాది ఆషాడ మాస సారెలను సమర్పించామని చెప్పారు. ఆలయ కమిటీ ఇన్‌చార్జి గుర్రం హరినాథ్ మాట్లాడుతూ పురాతనమైన భీమేశ్వరస్వామి ఆలయంలో అనాధిగా వస్తోన్న పలు కార్యక్రమాల్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో భజన మండలి ప్రతినిధులు ఓలేటి నాగలక్ష్మి, విజయ, గొంట్లా రాణి, పార్టీ నాయకులు నక్కాని పైడిరాజు, చొప్పెర్ల మణికంఠ, దేవేందర్ రెడ్డి, పేర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు అద్భుతం

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



ఎమ్మెల్యే శ్రీనివాస్

సాక్షి, భీమవరం: ప్రజలకు వలంటీర్లు అందిస్తున్న సేవలు అద్భుతమని, జగనన్న సురక్ష పథకంలో ఒకేరోజు 3,400 సర్టిఫికెట్లను ప్రజలకు, విద్యార్థులకు పంపిణీ చేయడం సాధారణ విషయం కాదని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఈ ఘనత సాధించిన వీరవాసరం సచివాలయ పరిధిలోని వలంటీర్లను, అధికారులను, ప్రజా ప్రతినిధులు అభినందనీయులని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తన క్యాంపు కార్యాలయంలో గురువారం రాత్రి మాట్లాడారు. వీరవాసరం-1 సచివాలయ పరిధిలో గురువారం జరిగిన జగనన్న సురక్ష సభలో 3,400 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందించి పశ్చిమగోదావరి జిల్లాలో జగనన్న సురక్ష పథకంలో మొదటి స్థానం దక్కించుకున్నట్టు చెప్పారు. ఈ పథకంలో వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ తిరిగి ప్రజలకు అవసరమయ్యే సర్టిఫికెట్లను అందించడం అంటే దేశంలో ఏ రాష్ట్రంలో అయినా ఇటువంటి పథకం అమలు అవుతుందా అని ఆయన ప్రతిపక్షాలను ప్రశ్నించారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిన్నారుల నుంచి వృద్ధులు వరకు ఏదో విధంగా మేలు చేయాలనే సంకల్పంతోనే పనిచేస్తున్నారని చెప్పారు. ప్రతినెలా ఒకటో తేదీ తెల్లవారుజాము ఐదు గంటలకు వలంటీర్ వృద్ధుల ఇంటికి వెళ్లి పెన్షన్ అందిస్తున్నారని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వంలో పెన్షన్ అందుకోవాలంటే పంచాయతీ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సి వచ్చేద గుర్తు చేశారు. నేడు సీఎం జగన్ పథకాల లబ్ధి నేరుగా అర్హుల ఖాతాల్లోకే జమ చేస్తున్నారని వివరించారు. ముఖ్యంగా వలంటీర్ల పాత్ర ఎంతో కీలకమైనదని, కరోనా సమయంలో కూడా తమ ప్రాణాలను ఫణంగా పెట్టి వారికి కేటాయించిన ప్రజల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుని ప్రభుత్వానికి నివేదించే వారని చెప్పారు.

[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	0.25.07.2023
[illegible]	[illegible]	449/1B	431	3000/-	మంగళవారం 11.00 [illegible]

[illegible] 11-07-2023

పైప్‌లైన్‌కు వాల్స్ ఏర్పాటు



పైప్‌లైనుకు వాల్స్ ఏర్పాటు చేస్తున్న దృశ్యం

కాళ్ల: మండలంలోని కోమటిగుంటలో చివారు ప్రాంతాలకూ తాగునీరు సక్రమంగా సరఫరా అయ్యేందుకు రూ.70 వేలతో వాల్స్ ఏర్పాటుచేస్తున్నట్టు సర్పంచ్ బోనం భాగ్యశ్రీ తెలిపారు. ఈ పనులను గురువారం ఆమె ప్రారంభించారు. ప్రజలకు పూర్తి స్థాయిలో నీరు అందించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. పనులను వైఎస్సార్‌సీపీ నాయకులు బోనం శివకుమార్ పరిశీలించారు.

చికిత్స పొందుతూ తల్లి మృతి

కాళ్ల: తన కుమారుడిని భయపెట్టాలనే ఉద్దేశంతో ఎలుకల మందు తిన్న తల్లి చికిత్స పొందుతూ మరణించిన ఘటన కాళ్ల మండలం పెదమిరం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నక్కా దుర్గ భర్త పదేళ్ల క్రితం విద్యుదాఘాతంతో మరణించాడు. ఆమె పిల్లలతో కలిసి పెదఅమిరంలోని తన అన్న గండికోట ఏడుకొండలు ఇంట్లో నివాసం ఉంటోంది. ఇటీవల ఆమె కొడుకు తనమాట ఇష్టానుసారం వ్యవహరిస్తున్నాడు. కుమారుడిని భయపెట్టే క్రమంలో ఈనెల 4న మధ్యాహ్నం ఎలుకలమందు తిన్నది. దీంతో ఆమెకు వాంతులు చేసుకుంటుండగా గమనించి భీమవరంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆమెకు నాలుగు రోజులు చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి చనిపోయింది. దుర్గ సోదరుడు ఏడుకొండలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఏజీఎస్ మూర్తి తెలిపారు.

అధిక ఫీజు వసూళ్లపై చర్యలు

ఆకివీడు: ప్రైవేటు స్కూళ్లలో అధిక ఫీజు వసూలు చేసినా, పుస్తకాలకు అధిక సొమ్ము వసూలు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎంఈఓ ఎ.రవీంద్ర హెచ్చరించారు. విద్యా చట్టం అమలుపై ప్రైవేటు పాఠశాలల యజమానులకు గురువారం పలు సూచనలిచ్చినట్టు పేర్కొన్నారు. ఆర్‌టీఈ 12(1)సీ ప్రకారం 25 శాతం సీట్లు ప్రైవేటు పాఠశాలల్లో కేటాయించాలని ఆదేశించారు. డీఈఓ ఆర్ వెంకట రమణ జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం ప్రతి ప్రైవేటు పాఠశాలనూ తనిఖీ చేయనున్నట్టు ఎంఈఓ వివరించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేసినట్టు రుజువైతే చర్యలకు ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తెలిపారు.

14న డీఎన్నార్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

సాక్షి, భీమవరం: భీమవరం డీఎన్నార్ కళాశాల లైబ్రరీ అవరణలో ఈనెల 14న ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు కళాశాల ఉపాధ్యక్షుడు గోకరాజు పాండురంగరాజు, సెక్రటరి, కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు గురువారం తెలిపారు. ఏలూరు ఆశ్రం హాస్పటల్స్ సహకారంతో నిర్వహించే ఈ శిబిరంలో కార్డియాలజి, డెర్మటాలజి, ఎండ్రోక్రినాలజి, జనరల్ సర్జరి, జనరల్ మెడిసన్, కంటి సంబంధిత వ్యాధులు, కాటరాక్ట్ సర్జరీ, చెవి, ముక్కు, గొంతు , ఆర్థోపెటిక్, థైరాయిడ్ వంటి వైద్య సేవలు అందిస్తారని పేర్కొన్నారు. అవసరమైన వారికి మందులు అందజేయడంతోపాటు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో అవసరమైన వారికీ జనరల్ సర్జరీలు చేస్తారని తెలిపారు. భీమవరం పరిసర ప్రాంతాల ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.